

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

అగ్రవర్ణ పేద మహిళలకు ఈబీసి నేస్తం పథకం ఒక వరం.

# వైఎస్సార్ ఈబీసి నేస్తం

వైఎస్ఆర్ చేయూత, కాపు నేస్తం పథకాల ద్వారా లబ్ది పొందుతున్న కాపు, ఎస్సీ, ఎస్టీ, బీసి మైనార్టీల వర్గాల వారు కాకుండా... 45 నుంచి 60 ఏళ్ల లోపు వయసున్న ఇతర అగ్రవర్ణ పేద మహిళలందరినీ ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ మేనిఫెస్టోలో కానీ సంక్షేమ క్యాలెండర్‌లో కూడా ఈ పథకం గురించి ప్రస్తావించకపోయినప్పటికీ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నది ప్రభుత్వ లక్ష్యం.



## ఎంత లబ్ది ?

45 నుంచి 60 ఏళ్ల లోపు వయసున్న అగ్రవర్ణ పేదలందరికీ **ఏడాదికి 15 వేల రూపాయలు** చొప్పున మొత్తం **మూడేళ్లకు 45 వేల రూపాయలు** ఆర్థిక సహాయం వస్తుంది.

## అర్హతలు :

- కుటుంబానికి 3 ఎకరాలకు మించకుండా మాగాణి భూమి ఉండాలి. అదే మెట్ట భూమి అయితే 10 ఎకరాలు మించకూడదు. రెండూ కలిపినా 10 ఎకరాలు దాటకుండా ఉండాలి.
- కుటుంబంలో ఎవరికైనా నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు (టాక్సీ, ట్రాక్టర్, ఆటోలకు మాత్రం మినహాయింపు).
- సొంత ఇల్లు అయినా అద్దె ఇల్లు అయినా కరెంటు బిల్లు మాత్రం నెలకు 300 యూనిట్లకు మించకూడదు.
- కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి కానీ పింఛను దారుడు కానీ అయి ఉండకూడదు. పారిశుధ్య పనులు చేసే ఉద్యోగులకు మాత్రం మినహాయింపు ఉంటుంది.
- కుటుంబంలో ఏ ఒక్కరూ ఆదాయపన్ను చెల్లించే పరిధిలోకి రాకూడదు.
- కుటుంబంలో ఎవరూ GST చెల్లిస్తూ ఉండకూడదు.
- పట్టణంలో ఇల్లు కానీ ఇతర భవనం కానీ 1000 చదరపు అడుగుల (ప్లింత్ ఏరియా)కు మించి ఉండకూడదు.

**1902**
సలహాలు, సూచనలు మరియు ఫిర్యాదుల కొరకు టోల్-ఫ్రీ నెంబర్

**గమనిక**

ఏదైనా కారణం చేత పథకానికి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోయినా, సరైన ధృవప్రతాలు లేక దరఖాస్తు తిరస్కరణకు గురైనా, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేక నగదు జమ కాకపోయినా వారి కోసం మళ్లీ 30 రోజుల పాటు గడువు ఉంటుంది. పథకం ప్రారంభం అయిన 30 రోజుల లోపు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసి తగిన ఆధారాతో అర్హత పొంది లబ్ది పొందవచ్చు.

## గ్రామ వార్డు సచివాలయాల శాఖ